
# ప్రాణాపాయంగా కరెంటు స్తంభం పట్టించుకోని విద్యుత్ అధికారులు



**మద్దిపాడు మండలం దొడ్డవరం పెన్ పవర్ సెప్టెంబర్ 13**

మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామంలో ఎస్సీ కాలనీలో కరెంట్ పోలు ప్రమాదకరంగా ఉందని గతంలో కూడా విద్యుత్ అధికారులకు విన్నపించుకున్న గాని పట్టించుకోలేదు అటు ఇటు మార్చాలని లంచాలు డిమాండ్ చేసి తీసుకుంటున్నారు కానీ పని కావట్లేదు అని కరెంట్ పూలు ఉన్న వ్యక్తి డిమాండ్ చేసి తీసుకున్నారు పై అధికారులకు ఆల్రెడీ ఆ విషయంపై ఫిర్యాదు చేయగా ఎలాంటి చర్య తీసుకుపోగా మళ్లీ అదే విధంగా ఉంటున్నారు దీనిపై వెంటనే పై అధికారులు చర్య తీసుకోవాలని కాలనీవాసులు కోరుచున్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

### అక్రమ ఇసుక తవ్వకాలపై

# బాపట్ల జిల్లా ఎస్పీ ఉక్కుపాదం

### ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నాము







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 13**


అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాము జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ శుక్రవారం చీరాల మండలంలోని విజయ లక్ష్మి పురం గ్రామ పరిధిలో ఇసుక అక్రమ త్రవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. ఇసుక అక్రమ త్రవ్వకాలను అడ్డుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులకు పలు సూచనలు చేసినారు. ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పి చీరాల డిఎస్పి పి.జగదీష్ నాయక్, చీరాల రూరల్ సిఐ సత్యనారాయణ, చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, నీటిపారుదల శాఖ ఏ.ఇ పురుషోత్తం, సెబ్ సిఐ కర్ణ, చీరాల రూరల్ ఎస్సై శివకుమార్ లతో చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయలక్ష్మి పురం గ్రామ పరిధిలోని స్ట్రైట్ కట్ కాలువ, మోడల్ స్కూల్ దగ్గరలో ఇటీవల అక్రమ ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిస్థాయిలో కట్టడి చెయ్యాలని ఆదేశించారు. అక్రమ రవాణా జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో పటిష్ట నిఘా ఉంచాలని, 24/7 పోలీస్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ సిబ్బంది సంయుక్తంగా గస్తీ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన స్టాక్ పాయింట్లలో నిబంధనల మేరకు ఇసుక లోడ్ చేసుకొని తగిన రసీదులతో రవాణా చేసుకోవాలన్నారు. పోలీసు అధికారులు ఇసుక అక్రమ రవాణా తవ్వకాలను కట్టడి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇసుక తవ్వకాలు జరిపిన వారిపై, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం తెలిసిన యెడల వెంటనే రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని ఆ ప్రదేశానికి తక్షణం చెరుకోవాలన్నారు. అక్రమ తవ్వకాలు రవాణాకు పాల్పడుతున్న వారిపై నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

### ఓగూరు అభివృద్ధిపై

# బహిరంగ చర్చకు సిద్ధం

### చీమల వెంకట రాజా సవాల్ ను స్వీకరిస్తున్నాం

### దమ్ముంటే మాతో చర్చకి రావాలి -ఓగూరు ఎస్సీ కాలనీ(మాల) వాసులు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 13**

ఓగూరు వైసిపి నాయకుడు చీమల వెంకట రాజా విసిరిన సవాల్ ను మేము స్వీకరిస్తున్నాం. ఎస్సీ కాలనీ అభివృద్ధిపై దమ్ముంటే మాతో బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ విసురుతున్నాం అని పలువురు ఎస్సీ కాలనీవాసులు అన్నారు. 1983టిడిపి ప్రభుత్వ హయాంలో 155 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించిన ఘనత టీడీపీ ది. తరువాత పక్కా ఇళ్ళు, సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, స్కూల్, కమ్యూనిటీ హాల్, బావి, బోర్లు, స్మశానానికి వెళ్లే దారి, కాలనీలో వెళ్లేందుకు రొడ్డులు.... ఇవన్నీ మా ప్రభుత్వంలోనే జరిగాయని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాం. కాలనీ అభివృద్ధి కోసం నువ్వు చేసిందేమీ లేదు. పైగా అంతా నువ్వే చేసినట్లు గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుగా లేదా ? ఓగూరు లో నువ్వు మంజూరు చేప్పించిన ఇల్లు ఏన్ని సమాధానం చెప్పాలి, 2019 నుంచి ఎస్సీ(మాల ) కాలని లో అభివృద్ధి ఎక్కడ?నువ్వు మంజూరు చేయిచ్చిన జగన్ అన్న కాలని లో అభివృద్ధి ఎక్కడ??, అదేదో ఘనకార్యం చేసినట్టు డప్పు కొట్టుకుంటున్నావు.ఎంత మందికి నువ్వు ఇల్లు కట్టించి కాపురం పేట్టించావు? ఆ మాట అడిగిన వారిపై అధికారం అడ్డం పెట్టుకొని కేసులు పెట్టించింది నువ్వు కదా?? నాడు - నేడు అనీ మా స్కూలు 2022 లో పడగొట్టించింది నువ్వు కదా?? ఇప్పటికీ బడి పనులు జరగలేదు మా పిల్లలు వేరే స్కూల్ కి వేల్లుతున్నారు ఆలాంటి ఘనత నీది ??ఆ బడి స్థలంలో ఒక ఎస్సీ నాయకుడు అనీ చేప్పుకొని తిరిగే ఆ నాయకుడిది ట్రాక్టర్ పెట్టుకున్నాడు అధి నీ అభివృద్ధి???, ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నీకు డబ్బులు మీద ఉన్న ఆశ మా ఎస్సీ కాలనీలు మీద లేదు అలాంటి నువ్వు అభివృద్ధి గురించి మాట్లాడటం వింతగా ఉంది నీకు అడిగిన వారిపై కేసులు నమోదు చెయ్యటం అధికారం అడ్డం పెట్టుకొని కేసులు పేట్టించటం లో అభివృద్ధి ఉంది. రాజా ఇంకా మీ ప్రభుత్వం అధికారంలో ఉంది అనీ ఇంకా భ్రమలో ఉన్నారు మీరు ప్రభుత్వం మారి 3మాసాలు పైన అయింది గుర్తు పెట్టుకో చాలు మీరు చేసిన అబివృద్ధి ఏమిటి అంటే ఎస్సీ కాలనీలు మధ్య గొడవలు పేట్టించటం అధికారం అడ్డం పెట్టుకొని కేసులు నమోదు చెయ్యటం ఎస్సీ కాలానికి అన్యాయం చేసింది నువ్వు కాదా ? ఎస్సీ మాల కాలని లో కాలనీలో జనం మధ్య తగాదాలు పెడుతున్నది నువ్వు కాదా ? అవి తప్ప నువ్వు ఎస్సీ మాల కాలని అబివృద్ధి ఎక్కడ రాజా గారు? అలాంటి నువ్వు మాకు అభివృద్ధి గురించి చేప్పుతుంటే నవ్వొస్తుంది. ఎలక్షన్లలో నీ దగ్గర డబ్బులు తీసుకున్న వాళ్ళు ఓట్లు వేయలేదని, ఓడిపోయిన తర్వాత వాళ్ళ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన ఘనత నీది. నీ పక్కన ఉన్న ఎస్సీ నాయకులది అలాంటి నువ్వు మాకు నీతులు చెబుతావా? మా కాలనీ పై అసత్యాలు ప్రచారం చేస్తావా? 1983లో మా గ్రామ పెద్దలు సహకారంతో మాకు కాలనీ ఏర్పడినప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావు ? నీ స్థాయి ఏంటో నువ్వు ఒకసారి తెలుసుకో. ఇంకొక్కసారి మా గురించి, కాలనీలో అభివృద్ధి గురించి అవాకులు చెవాకులు పేలితే ఊరుకునేది లేదు. మా కాలనీలో మాలో మాకు గొడవలు పెట్టాలని చూస్తే సహించం.

నీ బండారం మొత్తం బయట పెడతాం. కాలనీలో జరిగిన అభివృద్ధిపై నీకు దమ్ముంటే మాతో చర్చకు రా. ఏ ప్రభుత్వంలో ఏమేం పనులు జరిగాయో లెక్కలతో సహా మాట్లాడుకుందాం. రేపు ఉదయం 12 గంటలకు కాలనీలో చర్చ పెడదాం. నువ్వు సిద్ధమైతే అక్కడకు రా. ఇదే మా సవాల్ అని ఏపూరి మనోహర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

### కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి పై

# వరద బాధితుల ప్రశంసలు







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 13**

విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో గత ఐదు రోజులుగా వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అక్కడ సాధారణ పరిస్థితులు ఏర్పడేంతవరకు రాత్రింబవళ్లు శ్రమించిన తీరు పట్ల వరద బాధితుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా ప్రతి బాధితుడికి నిత్యవసర వస్తువులు అందేలా చూడడం, ఇళ్లల్లో బురద క్లీనింగ్, రోడ్లు కాలువలపై శానిటేషన్ కార్యక్రమాలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు దగ్గరుండి పర్యవేక్షించారు. మురికినీరు, బురద పూర్తిగా తొలగిపోయేంతవరకు అక్కడే ఉండి, బాధితులకు అన్ని విధాలా తోడుగా నిలబడ్డారు. ప్రధానంగా అక్కడ ఉన్న పరిస్థితుల దృష్ట్యా, ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రతి ఇంటికి మందులతో కూడిన కిట్లు, సురక్షిత త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి ఇంటికి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులతో కలిసి, క్షేత్రస్థాయిలో తిరుగుతూ బాధితులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకున్నారు. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేసి ప్రభుత్వ పెద్దల నుంచి ప్రశంసలు పొందారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు బాగా పనిచేశారు అంటూ నాగేశ్వరరావును మెచ్చుకున్నారు.

# జవాబుదారీతనంతో ప్రజలకు సేవలు అందించాలి

### పారదర్శకత పాలన అందించడమే తన లక్ష్యం

### తనకు ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 13:**

నియోజకవర్గంలో అధికారులు ఎవరైనా ప్రజలకు పారదర్శకత పాలన అందించాలని వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.శుక్రవారంతో ప్రభుత్వ ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నాలుగు పర్యాయాలుగా నియోజకవర్గంలో వివిధ పార్టీలను గెలిపించిన ప్రజలు తాను పోటీ చేసిన సమయంలో అఖండ మెజార్టీతో గెలిపించిన బాపట్ల నియోజకవర్గ ఓటర్లకు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంలో ప్రజలకు సేవలు అందించడంతోపాటు,అధిక వర్షాలతో విజయవాడ ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాలు మునిగిపోయి ప్రజలు అల్లాడిపోయిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో వరద బాధితులకు పార్టీ నాయకులు మంత్రులు,ఎమ్మెల్యేలు,వివిధ సంఘాల నాయకులుస్వచ్ఛంద సంస్థలు ప్రజలకు సేవ చేయడం చాలా సంతోషన్ని కలిగిస్తుందని అన్నారు. వారంలో ఆరు రోజులు నియోజవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడంతో పాటు వార్డులలో గ్రామాలలో పర్యటన చేసి స్వయంగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానన్నారు. సోమవారం, మంగళవారం బాపట్ల ప్రధాన తెదేపా కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజల అర్జీలను స్వీకరిస్తానని, బుధవారం బాపట్ల రూరల్ పార్టీ నాయకులతో పార్టీ కార్యాలయంలో ఉండడంతోపాటు, గురువారం కర్లపాలెం పార్టీ కార్యాలయంలో, శుక్రవారం పిట్టలవాని పాలెం పార్టీ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. వారంలో ఒకరోజు గ్రామాలలో,పట్టణంలోని వార్డులలో పార్టీ నాయకులతో,అధికారులతో కలిసి నాలుగు గంటల పాటు పర్యటన చేస్తున్నట్లు వివరించారు. అసెంబ్లీ సమావేశాలలో తప్ప మిగిలిన రోజులలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు పేర్కొన్నారు.బ్యూటీ బాపట్ల నియోజకవర్గంగా తయారు చేసి ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలనే ఆలోచన విధానంతో ముందుకు వెళుతున్నానని, ఆర్టీసీ,బాపట్ల ఏరియా వైద్యశాల వివిధ ప్రభుత్వ శాఖలలో త్వరలోనే సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ అధికారుల ద్వారా ఉత్తమమైన సేవలను ప్రజలకు అందిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో రహదారుల మరమ్మత్తులు చేయిస్తానని ఇప్పటికే మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు త్వరలో మరమత్తులకు నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బాపట్లలో ఉన్న మెడికల్ కళాశాల పనులు త్వరలో ప్రారంభమవుతాయని బాపట్ల కేంద్రంగా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని వివరించారు.

పురపాలక సంఘ పరిధిలో ఉన్న పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని, మార్కెట్ యార్డు వద్ద ఉన్న పురపాలక సంఘ స్థలాన్ని కూడా త్వరలోనే నూతన పార్కుగా ఏర్పాటు చేస్తున్నామని, పేరం గరుడ చలం నాయుడు తూర్పు సత్రం స్థలాన్ని లీజుకి తీసుకొని అక్కడ కూడా పార్కు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. అత్యధిక సంఖ్యలో యువత ద్విచక్ర వాహనాలపై వెళుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తలకు గాయాలై మరణిస్తున్నారని, హెల్మెట్ ధరించడం వలన తలకు గాయం కాకుండా మరణించకుండా ఉంటారని వివరించారు.

## విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 13**

విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని శుక్రవారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొత్తపల్లె శ్రీనివాసులు, అంబవరం శ్రీనివాస రెడ్డి, నంది శ్రీను, , శ్రీనివాస చౌదరి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వి ఫ్యాషన్స్‌ను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 13**

గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులో శివారెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన వి ఫ్యాషన్స్ ను గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి వి ఫ్యాషన్స్" ను ప్రారంభించారు. ఈ సందర్బంగా గిద్దలూరు పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ఫ్యాషన్స్ మంచి లాభాలతో ప్రజల మన్ననలు పొందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు.జ ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మహిళా

**ప్రతినిధిదగ్గుమల్లి రాణి**



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 13:**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కార్యకర్తలు నాయకులు ప్రజల మీద దృష్టి పెట్టటం స్వాగతించవలసిన విషయమే అయినా టౌన్ లో మీటింగ్ పెట్టడం కాకుండా గల్లీలలో కూడా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు పిలుపుతో బాపట్ల నియోజకవర్గం లోని బాపట్ల టౌన్ 30 వ వార్డు లో ఉన్న తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటరీ మహిళా ప్రతినిధి దగ్గుమల్లి రాణి తన వార్డులో ఉన్న ప్రజల సమస్యను ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకుంటున్నారు తెలుగుదేశం పార్టీ తరపున బాపట్ల నియోజకవర్గం నుండి గెలిచిన వేగేశన నరేంద్ర వర్మ రాజు కొన్ని రోజుల క్రితం మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం ప్రభుత్వాన్ని తెచ్చుకున్నామన్నారు అంతేకాకుండా ప్రభుత్వాన్ని గెలిపించుకున్నామంటే ప్రజలు మన అవసరాలు తీరుస్తారు అని ప్రభుత్వాన్ని గెలిపించారు కనుక అదే స్ఫూర్తితో ప్రజల ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని మీరు పరిష్కరించగలిగిన సమస్యలు అయితే చేయండి అని చెప్పారు మీరు పరిష్కరించలేని ఏదైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి అని ఎమ్మెల్యే చెప్పిన విధంగా ఉత్సాహంతో కార్యకర్తలు ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకుంటున్నారు.

# వరదల్లో ప్రజలు పడిన కష్టాలు వర్ణనాతీతం

## 500 కుటుంబాలకు కిట్లు పంపిణీ -కేసన శంకర రావు





**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 13:**

ఇటీవల సంభవించిన కృష్ణానది వరదలలో లంక గ్రామాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు వర్ణనాతీతమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంస్థ అయిన బీసీ చైతన్య సమాఖ్య(కడప జిల్లా, ప్రొద్దుటూరు)అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు ఆధ్వర్యంలో,స్థానికి శాసన సభ్యులు గౌరవ శ్రీ నక్కా ఆనందబాబు గారి సలహా మేరకు శౌంఠి.పూర్ణచంద్రరావు గారి కృషి మరియు సహకారం తో భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామంలో శుక్రవారం వరద బాధితులకు దుస్తుల కిట్టును కేసన శంకరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంకరరావు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదలలో పట్టణాలలో కన్నా, లంక గ్రామాలలోని ప్రజలు వాణిజ్య పంటలను సర్వస్వం కోల్పోయారని, ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వం అందించే తోడ్పాటు తో పాటు సంక్షేమ సంఘం సభ్యులు కూడా ముందుకు వచ్చి బాధితులకు తోడ్పాటునందించటం సంతోషదాయకమన్నారు.వాణిజ్య ఫైర్లు,పంటలు నష్టపోయిన రైతులను కౌలు రైతులను ప్రభుత్వం అధిక సాయంతో ఆదుకోవాలన్నారు. అదేవిధంగా మాగాణి భూముల్లో వరి పైరును కోల్పోయిన రైతులను, కౌలు రైతులను కూడా ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రొద్దుటూరుకు చెందిన బీసీ చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు మాట్లాడుతూ తన తోటి సమాఖ్య సభ్యులు,డాక్టర్లు, వ్యాపారస్తులు ఉద్యోగస్తులు సమిష్టిగా కలిసి రూ 3 లక్షల విలువైన దుస్తుల(దుప్పటి, లుంగీ,టవలు,షర్టు, బన్నీ,రేషన్)కిట్టులను చింతమోటు గ్రామంలోని 500 కుటుంబాలకు అందించామన్నారు. మా సమాఖ్య తరఫున గురువారం విజయవాడలో వరద బాధితులకు ఇదేవిధంగా సహాయం అందించమన్నారు.త్వరలోమా సంఘ మరియు సమాఖ్య సభ్యుల సహకారంతో వరద బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ను ముఖ్యమంత్రికి అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల భాస్కర్,సుంకర వేణు,కొత్తపల్లి శ్రీనివాసరావు, మేడగాని శ్రీనివాసరావు,గొల్లపు శ్రీనివాసరావు, గిద్దలూరు మల్లేశ్వరరావు, సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్, గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ మహేష్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉయ్యూరు రాజ్ కిరణ్,చింతమోటు మాజీ ఎంపీటీసీ సొంటి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ కారంకి వెంకయ్య, గ్రామ ఉపసర్పంచ్ సొంటి రామకృష్ణ, గ్రామస్తులు సొంటి పూర్ణచంద్రరావు, సొంటి నాగయ్య, రాయన ప్రసాదరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, కూరపాటి రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

### వరద బాధితుల సహాయ నిధికి

# అల్లినగరం హైస్కూల్ విరాళం

**ఔదార్యాన్ని ప్రదర్శించి ,గ్రామస్తుల నుండి విరాళాలు సేకరించిన విద్యార్థులు.**

**ఒకరోజు జీతాన్ని విరాళంగా కల అందజేసిన హెడ్మాస్టర్ , ఉపాధ్యాయులు, సిబ్బంది.**

**45,168 రూపాయల విరాళాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ ద్వారా తెలియజేసిన హెడ్మాస్టర్ గురుస్వామి.**



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 13**

విజయవాడ వరద బాధితుల సహాయానికి మేము సైతం అంటూ అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు తమ వంతుగా 45,168 రూపాయలు సేకరించి జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించారు. భారీ వర్షాలు ,వరదల కారణంగా విజయవాడ ప్రాంత ప్రజలు తీవ్ర కష్టానష్టాలలో ఉన్నారని తెలియడంతో వారి సహాయార్థం మేము కూడా ఉన్నామంటూ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి సహకారంతో ఆ పాఠశాల విద్యార్థులు తమ రోజువారి ఖర్చు కొరకు తెచ్చుకున్న డబ్బులు విరాళంగా అందజేశారు. అంతేకాక గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో విరాళాలు సేకరించారు .వరద బాధితులను ఆదుకునేందుకు చిన్నారులు పడుతున్న తపనను చూసిన గ్రామస్తులు కూడా తమవంతుగా విరాళాలు ఇచ్చారు . దీనితో విద్యార్థులు 18,120రూపాయలు సేకరించారు. ఇక ఆ పాఠశాలలో పనిచేస్తున్న హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు సిబ్బంది మ ఒక రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించి అందజేశారు. ఆ సందర్భంగా 27, 048 రూపాయలు సమకూరింది .విద్యార్థులు, ఉపాధ్యాయులు అందజేసిన మొత్తం 45,168 రూపాయలను చెక్కు రూపంలో పంపిస్తున్నట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారిని సుభద్రాదేవికి ఫోన్ ద్వారా తెలియజేసి చెక్కును పంపించినట్లుగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురుస్వామి తెలిపారు. తమ ప్యాకెట్ మనీని విరాళంగా ఇవ్వటమే కాకుండా గ్రామంలో పర్యటించి గ్రామస్తుల నుండి విరాళాలు సేకరించిన విద్యార్థినీ విద్యార్థులను, ఉదారంగా ఒకరోజు వేతనాన్ని ప్రకటించ అందజేసిన ఆ పాఠశాల ఉపాధ్యాయులను హెడ్మాస్టర్ గురుస్వామి అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ, చంద్రమోహన్, కోటేశ్వరరావు, గురువయ్య ,శివరాం ,ప్రకాశరావు, సుజాత ,సిబ్బంది బాలాజీ, రసూల్ బీ తో పాటు ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో మాతృ ,శిశు మరణాలను అరికట్టవచ్చు.... సీడీపీఓ లక్ష్మీపార్వతి





**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్**
**బాపట్ల సెప్టెంబర్ 13**



పోషకాహారంతోనే మాతృ,శిశు మరణాలను అరికట్టవచ్చని సీడీపీఓ లక్ష్మీపార్వతి అన్నారు. మండల కేంద్రం కర్లపాలెం దండుబాట రోడ్డులోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మసోత్సవాలు నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. గర్భిణీలకు పోషకాహార కిట్లు ,చిన్నారులకు అన్నప్రాసన ,మాసోత్సవాల సింబల్ పోషణ ,న్యూట్రిషియన్ స్టాళ్ళను ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఎన్ లక్ష్మీపార్వతి మాట్లా డుతూ ఆకుకూరలు, గ్రుడ్డు ,పాలు, బెల్లంకు సంబంధించిన ఆహారపదా ర్థాలు తీసుకోవడం ద్వారా పోషకా లన్ని సక్రమంగా అందుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరత్నం, ఇంచార్జి ఎంపీడీఓ ఏలీషాబాబు, సూపర్వైజర్ నాగమల్లేశ్వరి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ నక్కా లలిత కుమారి ,కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు,అంగన్వాడీ కార్యకర్తలు శాంతకుమారి, వసంత ,వాణి, పద్మ ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవటం అందరి బాధ్యత

*- కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి*



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 14**

వరద బాధితులను ఆదుకోవడం అందరి బాధ్యతని కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం వరద బాధితుల సహాయనిధికి కనిగిరికి చెందిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ షేక్ ముస్తాక్ రూ.20వేల నగదును శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లా డుతూ వరదబాధితులను ఆదుకోవాల్సిన నైతిక బాధ్యత అందరి పైన ఉందని ఇప్పటికే కనిగిరి ప్రాంత వాసులు వరద బాధితుల కోసం అనేక రకాలుగా సహాయం చేశారని, దాతలు ముందుకు వచ్చి ఇలా నగదు అందజేయటం హర్షనీయమని అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ గయాజ్ భాషా, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## రాచర్ల మండలంలో వాహన తనిఖీలో భాగంగా స్పెషల్ డ్రైవ్

**ఎస్సై కోటేశ్వరరావు..**



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 13**

రాచర్లలో శుక్రవారంనాడు ఎస్సై కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పలు వాహనాలను ఆపి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వాహన దారులనుండి సరైన పత్రాలను ' లైసెన్స్ పొల్యూషన్ పత్రాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు సరైన పత్రాలు చూపని పలు వాహనాలకు జరిమానాలు విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు వేగం కన్నా ప్రాణం మిన్న అని తెలిపారు.

## శ్రీనివాసరావును పరామర్శించిన గ్రామ వార్డు మెంబర్లు



**మద్దిపాడు మండలం దొడ్డవరం పెన్ పవర్ సెప్టెంబర్ 13**

మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డేంపూడి శ్రీనివాసరావు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలుకు దెబ్బ తగలడంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకోవడం వల్ల గ్రామ వార్డు మెంబర్లు జక్కుల చంద్రశేఖర్, భీమవరపు వెంకట్రావు, కొర్రపాటి దుర్గారావు, పరామర్శించారు మరియు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు గ్రామంలో ఆయన గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని ఏకతాటిపై నడిపించారు అలాంటి వ్యక్తి ఇలా అవటం బాధాకరంగా ఉందని తెలియజేశారు.

## విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి రూ.10,000/- అందజేసిన గణిత ఉపాధ్యాయులు జనార్ధనరావు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 13**


మండలంలోని బసిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు 552 సాధించిన విద్యార్థిని మార్తాల మనోజ్ఞకు అదే పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు మార్తాటి జనార్దనరావు పదివేల రూపాయల ప్రోత్సాహక బహుమతిని ప్రకటించి, శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా విద్యార్థిని మన్షో కు అందజేశారు. విద్యార్థులలో పోటీతత్వం పెరిగేలా, ఉత్తమ విద్యా ప్రదర్శనను ప్రోత్సహిస్తూ గణిత ఉపాధ్యాయులు మార్తాటి జనార్దనరావు చేసిన ఉన్నతమైన ఆలోచనకు పలువురు అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపినవారిలో పాటశాల ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయులు, ఎస్.ఎం.సీ చైర్మన్, సర్పంచ్, గ్రామపెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.



# వరద బాధితులకు అండగా సిపిఐ ప్రకాశం

## ఐదు లక్షల విలువైన సామాగ్రి విజయవాడలో పంపిణి




**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 13**

సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు షుమారు ఐదు లక్షలు విలువచేసే నిత్యావసర సరుకులైన బియ్యము నూనె దుప్పటి కండువా తదితర సామాన్లను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని ప్రతి కార్యకర్త విజయవాడ వరద బాధితుల కోసం గత వారం రోజులుగా నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన నిధిని సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ నేతృత్వంలో విజయవాడ తరలించడం జరిగింది. శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, జిల్లా ఇన్ ఛార్జ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జులు ఈశ్వరయ్య. అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర నాయకురాలు అక్కినేని వనజ ల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ బుడమేరు వరద కారణంగా విజయవాడ నగరం అతలాకుతలమైందన్నారు. ప్రజల ఆస్తులు పూర్తిగా వరదలో కొట్టుకుపోయాయన్నారు. ప్రజలు కట్టుబట్టలతో మిగిలారన్నారు. తినటానికి తిండి లేక, తాగటానికి నీరు లేక, కట్టుకోవడానికి బట్టలు లేక, ప్రజలు బురద నీటిలో దోమలతో సహజీవనం చేయలేక అల్లాడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, దాతలు స్పందించి సాయమందించేందుకు ముందుకు వచ్చినప్పటికీ అవి పూర్తిస్థాయిలో అందలేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వరద సాయం తక్షణమే అందించడం మానివేసి, కేవలం లెక్కలు వేసేందుకే పరిమితమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వం కోల్పోయిన వరద బాధితులకు అధిక మొత్తంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు సాయం అందించడంలో సిపిఐ ముందు వరుసలో ఉందన్నారు. ప్రకాశం జిల్లా సిపిఐ కార్యకర్తలు నిధి ఉత్సాహంగా సేకరించడమే కాకుండా, సకాలంలో ఆదుకోవడం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా సమితికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, పివిఆర్ చౌదరి, వై. రవీంద్రబాబు,కే వీరా రెడ్డి, సయ్యద్ యాసిన్,కొత్తకోట వెంకటేశ్వర్లు. ఎంఏ సాలార్. శ్రీరామ్ శ్రీనివాసరావు.ఎం. విజయ, ఆర్.లక్ష్మి . బి.రామయ్య. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఇఫ్రాజ్,సురేష్, ఇస్లాం, స్టాలిన్, విజయవాడ నగర కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, చిడితోటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ముమ్మరంగా జ్వరాల సర్వే

### వైద్య పరీక్షలు, రక్తపు శాంపిల్స్ సేకరణ

### ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం నిర్వహణ








**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 13**

సీజనల్ జ్వరాలతో పడకేస్తున్న పల్లెలకు వైద్య అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, మెడికల్ క్యాంపులు కొంతఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఆదేశాల ప్రకారం వైద్య సిబ్బంది గ్రామాల్లో జ్వరాల సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సంధర్భంగా గ్రామాల్లో జ్వరముల సర్వే మరియు సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంప్ లు నిర్వహించి ఇంటింటి సర్వే చేశారు. స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.మారుతీరావు అన్ని గ్రామాల్లో జ్వరం పరీక్షలు , రక్తపు శాంపిల్స్ సిబ్బంది చేత తీయంచడం జరిగినది. దీనిలో భాగంగా చెంచిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం డాక్టర్ ఎల్.సాయి ప్రియాంక ఎఫ్.డీ.సీ ( ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ) కార్యక్రమంలో పాల్గొని గ్రామం లోని పేషంట్స్ కు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటి నీ జ్వరముల సర్వే చేసి, వారికి మెడిసిన్ కూడా అందజేశారు. అదే విధంగా అన్ని గ్రామాల్లో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పీ లు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్ లు, సీ.హెచ్.ఓ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓగూరు ఎస్సీ కాలనీ లో చీమల వెంకట రాజా చెప్పిన అభివృద్ధి నిజమని నిరూపించుటకు మేము సిద్ధము

### కల్వర్టు కూల్చివేసిన అగ్రవర్ణాలను వెనుక వేసుకురావడంలో నీ స్వలాభం ఏమిటి?

### కాలనీ అభివృద్ధికి సహకరించిన బీసీ నాయకులపై అసత్య ప్రేలాపనలు మానుకో! -ఎస్సీ కాలనీవాసులు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 13**

చీమల వెంకట రాజాను చర్చలకు పిలిచే స్థాయి మీకు ముఖ్యంగా రాయపాటి శ్రీను నీకు లేదు అని పలువురు ఎస్సీ కాలనీవాసులు ఓ పత్రికా ప్రకటనలో అన్నారు. నువ్వు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి మేమే ఎక్కువ అని ఎస్సీ కాలనీలో కల్వర్టు కూల్చిన వారిని వదిలి కల్వర్టు నిర్మించిన వారిపై వ్యక్తిగత విమర్శలు చేయుటకు మీకు ఏమాత్రం సిగ్గు అనిపించడం లేదా, నువ్వు ఎస్సీ మాదిగల పక్షమా? లేక కల్వర్టు కూల్చిన అగ్రవర్ణాల పక్షమా? ఎస్సీ కాలనీ లో అనేక అభివృద్ధి కార్యక్రమలను జరుగుటకు సహకరించిన వ్యక్తిపై మీ స్థాయికి మించి విమర్శించడం సమంజసం కాదు అని అన్నారు. వైసీపీ నాయకులు చీమల వెంకట రాజా 1994 నుంచి కాలనీలో జరిగిన అభివృద్ధి అంతా తానే చేసినట్లుగా ఎక్కడా చెప్పలేదు. 1994 టిడిపి ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు శాంక్షన్ చేయించిన మాట నిజమే కాదని ఎవరు చెప్పలేదు. మన ఎస్సీ కాలనీ అదృష్టం కొలది ఆ రోజుల్లో కుల పెద్ద దావీదు ఉండడం వలన మీరు చెప్పిన కొన్ని అభివృద్ధి కార్యక్రమములు జరిగినవి. దానిని ఎవరూ కాదనట్లేదు. ఇప్పుడు కల్వర్టు కూల్చిన వారి గురించి నువ్వు పన్నెత్తి మాట్లాడకపోవటమే మాకు ఆశ్చర్యం వేస్తుంది. 1994లో ఏర్పడినప్పుడు చీమల వెంకట రాజాయే కాదు నువ్వు కూడా లేవు అని మర్చిపోకు. 2012 కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి మంత్రి మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అప్పటి కాంగ్రెస్ నాయకుడు ఇప్పటి మీ టిడిపి నాయకుడు అల్లం వెంకటేశ్వర్లు మన కాలనీలో సిసి రోడ్లు నిర్మించిన సంగతిని ఆయన నిర్మించిన ప్రారంభోత్సవ శిలాఫలకమును నువ్వు ధ్వంసం చేసింది ఎవ్వరూ మర్చిపోలేదు . దానిని ప్రశ్నించిన అల్లం వెంకటేశ్వర్లు పై ఎస్సీ ఎస్టీ యాక్ట్ తప్పుడు కేసు పెట్టి బ్లాక్ మెయిల్ చేసింది నిజం కాదా అన్నారు. సిద్దవరపు కొమరమ్మ స్థలమును నీవు నీ బంధువైన డొక్కా కమలమ్మ ఆక్రమిస్తే దానినే కదా మేము అడ్డుకున్నది అని అన్నారు. ఎలక్షన్ సమయంలో నీవు టిడిపి వైపు తిరుగుతూ రహస్యంగా వైసీపీకి ఓట్లు వేయిస్తానని వైసీపీ నాయకులు దగ్గర లక్ష రూపాయలు తీసుకుని,ఓట్లు వేయించకుండా వాళ్లను మోసం చేస్తే తిరిగి వాళ్లు నీ దగ్గర డబ్బులు వసూలు చేసింది నిజము కాదా?నువ్వు ఎస్సీ సెల్ అధ్యక్షుడు అని చెప్పుకుంటూ ఎస్సీ మాదిగలను మోసం చేస్తూ ఎస్సీ కాలనీ మహిళల దగ్గర గ్యాస్ సిలిండర్లు ఇప్పిస్తానని డబ్బులు దండుకున్నది నీకు గుర్తు లేదేమో మహిళలు ఎవరూ మర్చిపోలేదు అని అన్నారు. ఇంటి స్థలం ఇప్పిస్తానని కోట మల్లేష్ దగ్గర 10 వేలు తీసుకున్నది నిజము కాదా? ఈ విధంగా అనేకమంది దగ్గర డబ్బులు వసూలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.కాలనీ వాసులు మరుగుదొడ్లు సొంతంగా నిర్మించుకుంటే ప్రభుత్వం వారు ఇచ్చిన బిల్లులు నువ్వు స్వాహా చేసింది కూడా నిజము అని అన్నారు. గతంలో కాలనీలో ఎస్సీ లందరూ కుల పెద్ద దావీదు ఆధ్వర్యంలో కలిసిమెలిసి ఉండేవాళ్ళము. గత 15 సంవత్సరాల నుండి నువ్వు కాలనీలో పెత్తనం చెలాయిస్తూ అనేక రకాలుగా మాదిగ కాలనీవాసులను ఇబ్బంది పెడుతున్నది వాస్తవం కాదా అని అన్నారు. గత ఎలక్షన్ లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రాత్రి ఎస్సీ కాలనీలో వైసిపి కి ఓట్లు వేసిన కుటుంబాలు అందరి ఇళ్ళ మీదకు వెళ్లి బెదిరించిన మాట భయబ్రాంతులకు గురి చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎస్సీ కాలనీ లో కల్వర్టును ధ్వంసం చేసిన అగ్రవర్ణ వాళ్లకి బానిసగా వ్యవహరిస్తూ కల్వర్టు నిర్మించిన బీసీ నాయకులపై పదే పదే చౌకబారు ఆరోపణలు మానుకోక పోతే నీకు తగిన బుద్ధి మేము చెబుతాం అని అన్నారు.నీకు చిత్తశుద్ధి ఉంటే నీకు ఏమాత్రం అయినా కులాభిమానం ఉంటే కల్వర్టు ధ్వంసం చేసిన వారిపై పోరాటం చెయ్యి అని అన్నారు. అక్కడ నూతనముగా కొత్తగా కల్వర్టును నిర్మించు నీ చిత్తశుద్ధిని నిరూపించుకో అని అన్నారు. ముఖ్యముగా నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు మీరు దయవుంచి మా కాలనీని పరిశీలించి మా కాలనీ లో నిర్మించిన కల్వర్టును ధ్వంసం చేసిన విషయాన్ని పరిశీలించి వాస్తవ, అవాస్తవాలను పరిశీలించి రాయపాటి శ్రీనివాసులు నిజస్వరూపాన్ని గుర్తించవలసినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము అని అన్నారు. పత్రికా ప్రకటన విడుదల చేసిన వారిలో కరేటి చిన్న కోటేశ్వరరావు,కరేటి ఆనందకుమార్,గద్దె మరిదాస్, కోట రజినీకాంత్, కోట మల్లికార్జున, కోట ఆదినారాయణ, కోట మల్లేష్, కోట గణేష్, కోట యోబు తదితరులు ఉన్నారు.

# టీడీపీ నేతలకు పోతుల పరామర్శ

## కంద్రా మాల్యాద్రి కుటుంబ సభ్యులకు పోతుల పరామర్శ



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 13**



కందుకూరు పట్టణం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి తండ్రి కంద్రా సోమ్మయ్య గురువారం సాయంత్రం మరణించగా విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు చుట్టుగుంట గ్రామంలోని వారి నివాసంలో వాళ్ళ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసారు. పోతుల వెంట దివి మాధవరావు, కంద్రా హరిబాబు, బెజవాడ ప్రసాద్ కంద్రా మాలకొండయ్య, నల్లూరి వీర రాఘవులు,కంద్రా యువరత్న చౌదరి తదితరులు ఉన్నారు.

**చల్లా కుటుంబ సభ్యులకు పోతుల పరామర్శ...:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు తల్లి చల్లా లక్ష్మమ్మ గురువారం మరణించగా విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు ఓగూరు గ్రామంలోని వారి నివాసంలో వాళ్ళు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసారు. వారితో పాటు మంగపాటి మోహన్, చల్లా మాధవరావు, బెజవాడ ప్రసాద్, మర్రిపూడి కొండలరావు,కంద్రా యువరత్న చౌదరి తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

### సీఐ. భీమా నాయక్




**పెన్ పవర్ పామూరు, సెప్టెంబర్ 13**

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పామూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. భీమా నాయక్ అన్నారు. సెప్టెంబర్ నేడు కనిగిరి కోర్టు నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె. భరత్ చంద్ర నేతృత్వంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. పలు రకాల పాత కేసులను పరిష్కరించుకొనేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, ఇంతవరకు పరిష్కారం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరూ తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్‌కి రావాల్సిందిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ ప్రజలను కోరారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణా పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 13**

ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి విద్యుత్ ప్రమాదాల నివారణ కు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. కావలి డివిజన్ లో జరిగిన ప్రమాదాల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నిలిచినందుకు కావలి డివిజన్ కు లభించిన ప్రశంసాపత్రాలు, ట్రోఫీలను విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లో-ఓల్టేజ్ సమస్య రాకుండా చూడాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ కావలి టౌన్ ఏఈ వసంతరావు, రూరల్ ఏఈ చేజర్ల శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ హిందీభాష దినోత్సవ వేడుకలు





**వేటపాలెం,పెన్ పవర్ , సెప్టెంబర్ 13:**

సెప్టెంబర్14 జాతీయ హిందీభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని వేటపాలెం మండలం లోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం హిందీ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యమ్.శేఖర రావు మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనాన్ని, హిందీభాష దినోత్సవ ఔన్నత్యాన్ని కొనియాడారు. హిందీ ఉపాధ్యాయులు శంఖం లలిత పరమేశ్వరి , బుద్ది ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ హిందీ భాష నేడు అంతర్జాతీయ భాషగా,జీవనోపాధి పొందుతున్న భాషగా ముందంజలో ఉన్నదని, హిందీ భాషను ప్రతి ఒక్కరూ ఇష్టపడి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రాచీన హిందీ కవయిత్రి మీరాబాయి వేషధారణలో పదోతరగతి విద్యార్థిని రొండ సంజన అలరించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా,స్ఫూర్తిదా యకంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



**వేటపాలెం, సెప్టెంబర్ 13,పెన్ పవర్**

చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండ లం, అక్కాయిపాలెం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో, హిం దీ భాషాదినోత్సవ వేడుకలను, అత్యంత ఘనంగా, స్ఫూర్తిదా యకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు భవనం బద్రిరె డ్డి, హిందీ భాషా ఉపాధ్యాయి ని ఖమురున్నిసాలు మాట్లాడు తూ, స్వాతంత్ర్యోద్యమ కాలం లో, స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని, ప్రజలలో కలిగించ డానికి, హిందీ భాష ఎంతగానో ఉపయోగ పడిందని, అందువ లన, సెప్టెంబర్ 14న హిందీ భా ష ను అధికార భాషగా ప్రకటిం చారని, అప్పటి నుండి సెప్టెంబ ర్ 14న దేశ వ్యాప్తంగా, హిందీ భాషా దినోత్సవం జరుపుకుం టున్నామని తెలియజేశారు. అనంతరం పిల్లలకు పలు సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వ హించి,బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్రీనివాసరావు, జయ రావు, శ్రీనివాసరెడ్డి, ఐ.బాలసు బ్రమణ్యం, ఖమరున్నీసాబేగం, వాణి,విద్యార్థులుపాల్గొన్నారు.

## 5వ సారి రక్తదానం చేసిన పోలిశెట్టి విజయ్



**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 13**

పొన్నూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న పేషెంట్ కు అత్యవసరంగా పాజిటివ్ రక్తం కావాల్సి ఉండడంతో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు పోలిశెట్టి విజయ్ కుమార్ కు వెంటనే రక్తం అందించి సేవాభావాన్ని చాటారు. మానవతా దృక్పథంతో స్పందించి గుంటూరుకు వెళ్ళి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలిచిన విజయ్ కు అసోసియేషన్ అధ్యక్షుడు తిరు మలశెట్టి ఉమాశంకర్ కృతజ్ఞతలు తెలియజేశాడు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 13**

పొన్నూరు పట్టణం, మండల పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డి ఈ ఎం. శ్రీనివాసరావు, ఏ ఈ ఎం. వెంకటనారాయణ సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లు మరమ్మత్తులు, చెట్లు నరికివేత పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని వారు కోరారు.

## వరకట్న నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### సామాజికవేత్త మాలకొండ రెడ్డి

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 13**



వరకట్న నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి సామాజిక రుగ్మతలను నివా రించాలని సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం. మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. ఎందరో మహిళా మూర్తులు, మహిళా భ్యుదయవాదులు పోరాడి సాధించుకున్న వరకట్నం నిషేధ చట్టాన్ని 1961ను కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపినారు. కట్నాలు ఇవ్వడం తీసుకోవడం చట్టరీత్యా నేరమని ప్రతి ఒక్కరూ వరకట్నం నిషేధ చట్టం పై అవగాహన పెంచుకొని ఆదర్శవంతంగా వివాహ వ్యవస్థను తీర్చిదిద్దాలని కోరారు. ఆడ మగ శిశువుల మధ్య వివక్షత లేకుండా బిడ్డలను పెంచాలని కోరినారు, మహిళలు అన్యాయానికి గురైతే మహిళా కమిషన్ సహాయం తీసుకోవాలని అలాగే హెల్ప్ లైన్ 181 సహాయం తీసుకుని రక్షణ పొందాలని కోరినారు, పౌర సమస్థలు ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యపరిచి చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి అని తెలిపారు.

# దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

### ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

### దళితులకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది

**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 13**

రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన కొనకనమిట్ల ఎస్సీ కాలనీలో జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కూడా దళితులు అట్టడుగు స్థాయిలోనే ఉన్నారని వారికి కావాల్సిన అవసరాలను తీర్చడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు ఫారం చేస్తూ ఎస్సీ కులాలకు అన్యాయం చేస్తున్నారని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నేడు ఎస్సీల పైన ఆంధ్ర రాష్ట్రంలో దాడులు జరిగితే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిస్తున్నారని ఇది ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కుట్రని తెలిపారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని



అప్పుడే ఆ వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. దళిత కాలనీలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి నివాస స్థలాలుతో పాటు గృహాలను కూడా నిర్మించి ఇవ్వాలని కాలనీలలో మంచినీటి వసతిని ఏర్పాటుచేసి వారి అవసరాలను తీర్చాలని కోరారు. అన్ని వర్గాలతో సమాన అవకాశాలను ప్రభుత్వాలు కల్పించాలని సూచించారు. ఈ క్రమంలో గ్రామాల్లో నేటికీ కొన్ని ప్రాంతాల్లో కుల వివక్షత వేళ్లు





నిన్నుకొనిపోయిందని,వీటిని రూపుమాపాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య,పిచ్చయ్య,పత్రా కాంతారావు,పత్రా కొండయ్య,పత్రా సురేష్,బాబురావు,పత్రా సుధా, కోటిపోగు కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి మీ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోండి

### బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 13**

బాపట్ల టీడీపీ పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే వేగేశన నరంద్ర వర్మ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...బాపట్ల నియోజకవర్గ ప్రజలు ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన కోరారు. చిన్న చిన్న కారణాల వల్ల ప్రమాదాలు జరిగి తలకు తీవ్ర గాయమై ఆస్పత్రి పాలవుతున్నారని అన్నారు. ప్రమాదాలు ఎప్పుడు ఏ విధంగా జరుగుతాయో తెలియదు. బాపట్ల ప్రజలు వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించి మీ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. మీకోసం మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉంటారని ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు అతివేగం ప్రమాదకరమని అన్నారు. ప్రమాద సందర్భాలు కొన్ని నేను చూశానని కేవలం హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు తీవ్ర గాయమై



హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించిన వారు కూడా ఉన్నారు. కావున ద్విచక్ర ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలి. పోలీసులు ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జాతీయస్థాయి పోటీలలో ప్రథ మ స్థానంలో నిలిచిన బాపట్ల జిల్లా విద్యార్థిని భవ్యశ్రీ

**చీరాల, సెప్టెంబర్ 13,పెన్ పవర్**





30వ జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, జాతీయస్థాయిలో నిర్వహిం చబడిన, పోస్టర్ కాంపిటీషన్ నందు,బాపట్ల జిల్లా కొండ మం జులూరు జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల విద్యార్థిని పంచు మర్తి.భవ్య శ్రీ, జాతీయస్థాయి లో ప్రథమ స్థానాన్ని కైవసం చే సుకుంది. ఈ సందర్భంగావిద్యా ర్థిని భవ్యశ్రీని, పాఠశాల ఉపా ధ్యాయులు, ప్రధానోపాధ్యాయి ని ఐ.కవిత, బాపట్ల చీరాల ఉ ప విద్యాశాఖ అధికారులు జి. వెంకటేశ్వర్లు ఏ. శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కె. నారాయణరావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిఖ్, ఎన్జీసీ జిల్లా కో- ఆర్డినేటర్ పవ ని భానుచంద్రమూర్తి తదితర అధికారులు అభినందించారు.

## నల్లారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్13**

మాజీ ముఖ్య మంత్రి ,బీజేపీ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో ఘనంగానిర్వహించారు. ఈ కార్య క్రమం లో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, ఓ బీ సి జిల్లా కార్య వర్గ సభ్యులు వీర చక్రము, టౌన్ జనరల్ సెక్రటరీ రామ కృష్ణ బీజేపీ నాయకులు బీజేపీ నాయకులు డి చిన్న మస్తాన్, గురు భాస్కర్ నాయకులు కార్య కర్తలు పాల్గొనడం జరిగింది,

# దానగుణం చాటుకున్న కందుల

### 40 లక్షల విలువైన నిత్యావసర వస్తువుల పంపిణీ

### కందులకు కృతజ్ఞతలు తెలిపిన వరద బాధితులు





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 13**

మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తన దాన గుణాన్ని చాటుకున్నారు తుఫాను కారణంగా అధిక వర్షాలతో అతలాకుతలమైన విజయవాడలోని వరద బాధితులకు 40 లక్షల రూపాయల నిత్యవసర వస్తువులను ప్రత్యేక వాహనాల్లో కందుల నారాయణరెడ్డి విజయవాడకు తరలించారు అంతేగాక తన తనయుడు కందుల విగ్నేష్ రెడ్డిని నిత్యావసర వస్తువుల ను పంపిణీ చేసేందుకు విజయవాడకు పంపించారు అలాగే పొదిలి మండలంలోని తెలుగుదేశం నాయకులు కూడా విగ్నేష్ రెడ్డి తో విజయవాడకు వెళ్లి, వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు నిత్యవసర వస్తువులు అందుకున్న వరద బాధితులు ఎమ్మెల్యే నారాయణరెడ్డిని, తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సారాబట్టి ధ్వంసం





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 13**

గిద్దలూరు మండలం ఉయ్యాలవాడ సమీపములో సగిలేరు వాగు పరివాహక ప్రాంతంలోని అడవిలో నాటుసారా బట్టిని గిద్దలూరు సిఐ అద్వయంలో పోలీసులు శుక్రవారంనాడు ద్వంసం చేశారు. ఉయ్యాలవాడ సెగలేరు వాగు కొంచం దూరంలో అడవి ప్రాతంలో ఉయ్యాలవాడ కు చెందిన బత్తుల రామయ్య ' షేక్ బచ్చార్సాబ్ అను ఉయ్యాలవాడ, గిద్దలూరు చెందిన వ్యక్తులు నాటు సారా కాస్తుండగా 200 లీటర్ల బెల్లం వూటను ధ్వంసం చేసి వారి వద్ద 20 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని వారి మీద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

## పొదిలి పోలీసు అధికారులను కలసిన బిజెపి నాయకులు









**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 13**

పొదిలి పోలీసు అధికారులను శుక్రవారం నాడు పలువురు బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా టీ వెంకటేశ్వర్లు, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా వివేమన ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భాన్ని పునస్కరించుకొని బిజెపి నాయకులు ఆయా పోలీస్ అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకొని, శాలువలు, పూలదండలతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు పొదిలి పోలీసు అధికారులను కలుసుకున్న వారిలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి , బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, పందిటి మురళి తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దోమ తెరలు వితరణ




**పరవాడ,(పెన్ పవర్) సెప్టెంబర్ 13**

వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యం కోసం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సూచనలతో తమ అరవిందో ఫార్మా ఫౌండేషన్ ద్వారా అరవిందో సి ఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా 2500 దోమతెరలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అప్పగించామని అరబిందో ప్లాంట్ హెడ్ వీ .పుల్ సింగ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ దయానిధికి ఫార్మా అరబిందో ఫౌండేషన్ తరపున సి ఎస్ ఆర్ నిధులలో 5.5 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన 2500 దోమతెరలను అప్పగించారు. ఈ సందర్భంగా అరబిందో ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అరవిందో అడ్మిన్ క్లస్టర్ హెడ్ హెచ్.వి రామకృష్ణ, హెచ్ఆర్ గౌరీ శంకర్ అడ్మిన్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సాయం ఆదర్శనీయం : పల్లా



**గాజువాక: పెన్ పవర్ సెప్టెంబర్ 13**

వరదలతో అపారంగా నష్టపోయిన బాధితులకు అండగా నిలుస్తూ తమ వంతుగా చేయూతనందిస్తున్నారు. గాజువాకలోని ఆదర్శ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం,అధ్యాపక బృందం,విద్యార్థులు సమకూర్చిన ఒక లక్షా యాభై ఏడువేల ఆరువందల డబ్బై ఏడు రూపాయల చెక్కును అందించి ఉదారత చాటారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో స్పందించిన పాఠశాల యాజమాన్యం ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు పార్టీ కార్యాలయంలో అందజేశారు.యాజమాన్యం చూపిన ఉదారతను ఆయన కొనియాడారు.ప్రకృతి విపత్తుల సమయంలో మానవత్వాన్ని చూపుతూ సాయం చేసేందుకు ముందుకు వస్తున్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పవలూరి ప్రభ,ప్రిన్సిపాల్ నేమాని గీత,వంశీ కిషోర్,నేమాని జగన్,నియోజకవర్గ టీడీపీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను తొలగించిన పంచాయతీ సిబ్బంది

### హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు





**పరవాడ ( పెన్ పవర్)సెప్టెంబర్ 13**

స్థానిక ప్రభుత్వ బాలికల సంక్షేమ వసతి గృహం వద్ద రహదారి పక్కన నెలల తరబడి పేరుకుపోయిన చెత్తను గ్రీన్ ఆంధ్ర క్లీన్ ఆంధ్రాలో భాగంగా శుక్రవారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. గత కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోవడంతో వసతి గృహ సంక్షేమ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చెత్త నుండి దుర్వాసన వస్తుండడంతో పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు దృష్టికి వసతి గృహ సంక్షేమ అధికారి తీసుకు వెళ్లడంతో దగ్గరుండి చెత్తను తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో వసతి గృహ సంక్షేమ విద్యార్థులు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, కార్యదర్శికి ధన్యవాదాలు తెలియజేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు









**పెందుర్తి, పెన్ పవర్ సెప్టెంబర్ 13**

జీవీఎంసీ 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఉదయం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు . ముందుగా సాయి మాధవ్ నగర్ పార్కును సందర్శించి పార్కును అనుకొని ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.కృష్ణానగర్ లో రూ “31.55 లక్షలతో హోమియోపతి హాస్పిటల్ నిర్మాణానికి , కృష్ణానగర్లో రూ “11.14 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రహల్లాదపురం కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన 13 పొదుపు సంఘాలకి మహిళాలకు రూ “86.70 లక్షల రూపాయల రుణాలను పంపిణీ చేశారు. అనంతరం బాలాజీ గార్డెన్, ప్రహ్లాదపురం, గణేష్ కాలనీలో పెద్దల ఆహ్వానం మేరకు వినాయక మండపాలను సందర్శించారు.

# కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల భారీ ర్యాలీ

### కే.జీ.హెచ్ - జగదాంబ జంక్షన్ - కే.జీ.హెచ్ వరకు కొనసాగిన నిరసన ప్రదర్శన

### సమస్య పరిష్కారానికి ఒక కమిటీ వేయాలి

### ప్రభుత్వానికి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి -జీ.వో నెంబర్ 115 ని నిలిపివేయాలి




**విశాఖ సిటీ, పెన్ పవర్, అక్టోబర్ 13**

తమను రెగ్యులర్ చేయాలనే డిమాండ్ తో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు చేస్తున్న ఆందోళన శుక్రవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఉదయం కేజిహెచ్ గేటు వద్ద నుంచి జగదాంబ జంక్షన్ లోని క్లాక్ టవర్ వరకు మళ్లీ క్లాక్ టవర్ నుంచి కేజీహెచ్ వరకు ఈ నిరసన ర్యాలీ కొనసాగింది. నర్సుల పోరాటానికి ఇప్పటికే సంఘీభావం ప్రకటించిన బి.వి.రామ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల సమస్య ఉత్పన్నమైంది అన్నారు. రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు నర్సింగ్ విద్యలో డిగ్రీ / పీజీ / పీహెచ్డీ పూర్తి చేసి అనేక సంవత్సరాల నుండి ముఖ్యంగా కోవిడ్ కష్టకాలంలో కూడా వారియర్లుగా పనిచేసిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను పక్కనపెట్టి.. ఏఎన్ఎం లకు స్టాఫ్ నర్సుగా పోస్టింగులు ఇచ్చే ప్రయత్నం ఎంత మాత్రం సరి కాదన్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ లకు న్యాయం చేకూరా విధంగా చర్యలు తీసుకోవాలని రామ్ విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ముందుగా ఒక కమిటీని వేసి కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ లకు జరుగుతున్న అన్యాయంపై వాస్తవాలను తెలుసుకోవా లన్నారు. తద్వారా అవసరమైన నిర్ణయం తీసుకుంటే పరిష్కారం అవుతుందని ఆయన పేర్కొన్నారు. అప్పటివరకు జీవో నెంబర్ 115 ను ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు ఇప్పటికే స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుని పాత్రుడిని కలిసి తమ సమస్యలను వివరించారని.. ఆయన ప్రభుత్వ హెల్త్ సెక్రటరీ కృష్ణ బాబును కలవాల్సిందిగా సూచించారని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో వైసిపి రాక్షస ప్రభుత్వం కొనసాగిందని.. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం కొనసాగుతోంది అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం లో కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ లతోపాటు అన్ని వర్గాల ప్రజలకి న్యాయం తప్పక జరుగుతుందని రామ్ ఆశాభావం వ్యక్తం చేశారు.జీవో నెంబర్ 115 రద్దు చేయాలని కాంట్రాక్టు నర్సుల ప్రధాన డిమాండ్,నిరసనకు నేతృత్వం వహించిన నర్సుల స్టేట్ కమిటీ కోఆర్డినేటర్ జి.కోటేశ్వ రరావు, బి.శాంతి కుమారి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ శాఖ ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 115 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కే జి హెచ్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11,500 మంది నర్సులు ( మేల్ /ఫీమేల్ ) కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్నారన్నారు. నర్సింగ్ విద్యలో మూడు సంవత్సరాల డిగ్రీ చేసినవారు, పీ.జీ చేసిన వారు, పీహెచ్డీ చేసినవారు కూడా ఉన్నారు. అయితే గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఎం పి హెచ్ డబ్ల్యూ పేరుతో నామ మాత్రపు శిక్షణ ఇచ్చారని, వారు ఎంత శిక్షణ పొందినప్పటికీ నర్సింగ్ లో డిగ్రీ, పీజీ, పీహెచ్డీ చేసిన వారితో సమానంగా నాణ్యమైన వైద్య సేవలను ఏ.ఎన్.ఎం.లు అందించలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జి.శాంతమ్మ, బి.శాంతి కుమారి, కే.సూర్య కళ, వి.వెనిలా, ఎస్. వరలక్ష్మి, కే.సూర్య కళ, ఎన్.శోభారాణి, చంద్రకళ, రత్నప్రభ, అధిక సం ఖ్యలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు మరియు నర్సింగ్ స్టూడెంట్లు పాల్గొన్నారు.

# జీ.వీ.ఎం.సీలో పలు అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

### నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి .

**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 13**

నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు విల్లూరి భాస్కరరావు, గొలగాని వీరరావు, పిసిని వరాహ లక్ష్మీనరసిం హం, గల్లా పోలిపల్లి, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, నొల్లి నూక రత్న, లక్ష్మీబాయి పులి, పిళ్ళా మంగమ్మ లతో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 280 అంశాలుతో కూడిన అజెండాను పొందుప రచగా, అందులో 152 అంశాలు పై చర్చ జరిగిందని, విజయవాడ వరద సహాయక కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొనగా వారు అందుబాటులో లేనందున చర్చ జరగగా 50 అంశాలును వాయిదా వేయడమైనదని, 102 అంశాలను సభ్యులు చర్చించి ఆమోదించారని, మిగిలిన 128 అంశాలు సమయాభావం వలన సెప్టెంబర్ 17వ తేదీ మంగళవారం నాటికి వాయిదా వేసి స్థాయి సంఘ సమావేశాన్ని మరలా నిర్వహించబ డునని చైర్ పర్సన్ తెలిపారు. ఈ



సమావేశంలో జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, జోనల్ కమిషనర్లు కె.కనకమహాలక్ష్మి, హేమావతి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యనిర్వాక ఇంజినీ ర్లు దిలీప్, రత్నాకర్, రెడ్డి చిరంజీవి, సహాయక వైద్యాధికారులు డాక్టర్ సునీల్ కుమార్, అప్పలనాయుడు, కృష్ణంరాజు, ప్రసాదరావు, బయాలజిస్ట్ సాంబమూర్తి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి.పద్మజ, ఉప కార్యనిర్వహక ఇంజినీర్లు వంశీ క్రిష్ణ, భరణి కుమార్, శ్రీనివాస్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు పారా షూటింగ్ పోటీలలో పాల్గొని తమ సత్తా చాటాలి

### రాష్ట్రస్థాయి 03వ పారా షూటింగ్ పోటీల గోడ పత్రికను ఆవిష్కరణ -విశాఖపట్నం జిల్లా దివ్యాంగుల వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ మాధవీ లత




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 13**

విశాఖపట్నం వేదికగా వై.ఏం.సి.ఎ , బీచ్ రోడ్డు నందు ఈ నెల 29 తేదీ న ప్రారంభం కానున్న 3 వ రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీల గోడ పత్రికను విశాఖపట్నం జిల్లా దివ్యాంగుల వెల్ఫేర్ అసి స్టెంట్ డైరెక్టర్ మాధవీ లత శుక్రవారం ఆవిష్క రించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యం లో స్పోర్ట్స్ అథా రిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతో ఈ రాష్ట్ర స్థాయి పారా షూటింగ్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాధవీ లత మాట్లాడుతూ ఈ పోటీలకు అన్ని జిల్లాల నుంచి దివ్యాంగ పారా క్రీడాకారులు పాల్గొని మీ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పారా షూటింగ్ ఛాంపియన్షిప్ కు ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఈ రాష్ట్ర స్థాయి పారా షూటింగ్ పోటీలలో పాల్గొనే పారా దివ్యాంగ క్రీడాకారులు సెప్టెంబరు 25 లోపు ఈ క్రింద ఇవ్వబడిన 7095811456/ 9390131777 నంబర్లకు సంప్రదించి వెంటనే మీ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి వి .రామస్వామి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వా మి , పీ.కే జోష్ ,శీతల్ మదన్, షూటింగ్ కోచ్ మల్లేష్ , షేక్ గులాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## 11 వ వార్డు శ్రీహరి నగర్‌లొ గణేష్ ఉత్సవాలు

### అన్న సమారాధనలో పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి



**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 13**

11వ వార్డు శ్రీహరినగర్. గాంధీనగర్ లలో వినాయక చవితి సందర్భంగాఉత్సవాలు సందర్భంగా జేమ్స్ రాజ్ , రంగాల మంగరాజు, శ్రీహరి నగర్ లో కడుపుట్ల చిన్నారావు దంపతులు ఆధ్వర్యంలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో 12వ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, 11వ అధ్యక్షులు ముగడ రాజారావు, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి మూది అప్పారావు, సింహాద్రి శేఖర్,కొల్లి ఎర్రాజీ రావు, చందక లలిత తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాలతో.. వాటర్ ట్యాంకును నేలమట్టం చేసిన వెంకటాపురం గ్రామస్తులు





**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్**

జీవీఎంసీ 92 వ వార్డు, వెంకటాపురంలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు ఆదేశాలతో అధికారులు గణబాబు సమక్షంలో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా వెంకటాపురం గ్రామస్తులు గణబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి విరాళమిచ్చిన.. విశాఖ ఇసుకతోట వాస్తవ్యులు

**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్**

శ్రీ వరాహ లక్ష్మి నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదంనకు విశాఖపట్నం, ఇసుకతోటకు చెందిన ఆకెళ్ళ శ్రీనివాస, జోహార్ లాల్ నెహ్రూ దంపతులు రూ. లక్ష రూపాయలు నగదు రూపంలో పి.ఆర్.ఓ ఆఫీసు నందు గల డొనేషన్ కౌంటర్లో చెల్లించి, రసీదు తీసుకున్నారు. తదుపరి అన్నదానం సహాయ కార్యనిర్వహణాధికారి పిల్లా శ్రీనివాసరావు, దాతకి బాండు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



## విజయవాడ వరద బాధితులకు

# దర్శి సర్పంచుల చిరు సహాయం...





**దర్శి, పెన్ పవర్ సెప్టెంబర్ 13**

దర్శి నియోజకవర్గంలోని రాజకీయాలకితీతంగా పలువురు సర్పంచులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం తన నివాసంలో కలుసుకొని వరద బాధితులకు మేము సైతం అంటూ ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మీ ద్వారా బెజవాడ వరద బాధితులకు అందే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమ ఆర్థిక సహాయ నిధిని అందజేయాలని ఈ సందర్భంగా సర్పంచులు కోరారు. దీనిపై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దాతృత్వంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చిన మీ అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆమె అన్నారు. ఇదేవిధంగా దర్శి అభివృద్ధి కూడా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆమె పిలుపునిచ్చారు. మీరు చూస్తున్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు వరద నుండి ప్రజలను రక్షించేందుకు ప్రజల జీవనం యధాస్థితికి తెచ్చేందుకు ఆయన పడ్డ తపన పది రోజులు ఎనిమిది పదుల వయసులో ఆయన పడ్డ కష్టం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి అవసరమని, మీరంతా తెలుసుకొని ఉంటారు. ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ రాష్ట్ర యావత్ మంత్రులు శాసనసభ్యులు తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, రాత్రనకా పగలనకా బెజవాడలో పడ్డ కష్టం మీరంతా చూస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేద్దాం, దర్శి నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి వైపు నడిపిద్దాం. మీ అందరి సహకారాన్ని మరొక్కసారి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీని కలిసి వరద సాయం ప్రకటించిన సర్పంచ్‌లు

ముకులదిన్నె సర్పంచ్ మర్రి సత్యన్నారాయణ - 30 వేలు
కొత్తపల్లి సర్పంచ్ బట్టు రాము యాదవ్ - 10 వేలు
బండి వెలిగండ్ల సర్పంచ్ కుమారుడు వర్నే కాశీ - 10 వేలు
రాజంపల్లి సర్పంచ్ కుమారుడు వనం విజయ్ - 10 వేలు
మారెడ్డిపల్లి సర్పంచ్ జడల పెద్దన్న - 10,000
వెంకటాచలం పల్లి సర్పంచ్ అంకాల శ్రీను - 5 వేలు
బొట్లపాలెం సర్పంచ్ యలమంద - 5 వేలు
వెంకటాపురం సర్పంచ్ ఆరేటి శ్రీను - 5 వేలు
దేవవరం సర్పంచ్ కొర్నెలు -5 వేలు
మరికొందరు సర్పంచ్ లు - పదివేలు.

## విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 13**

వరదల కారణంగా ఇల్లు మునిగిపోయి, సర్వస్వం కోల్పోయిన విద్యార్థులకు ఈ రోజున వాసవి క్లబ్ భట్టిప్రోలు మరియు వెల్లటూరు అధ్యక్షులు బూర్లె సుబ్బారావు ఆధ్వర్యంలో పెసర్లలంక హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.బూర్లె త్రిశూలపాణిరావు జ్ఞాపకార్థం వారి భార్య సుగుణావతి, కుమారులు విజయ్ కుమార్,కిరణ్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకుఎగ్జామ్ ప్యాడు,పెన్ను,పెన్సిల్,ఎరైజర్,షార్ప్నర్, స్నాక్స్ ఐటమ్ పంచినారు. ఈకార్యక్రమమునకు ఐపిసి నంబూరు నాగభూషణ రావు, చెన్న వెంకట ఉమామహేశ్వరరావు, తూనుగుంట్ల శ్రీధర్, సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్, బొలిశెట్టి శ్రీనివాసరావు,క్లబ్ సెక్రటరీలు కొత్త నాగ వెంకట రవితేజ,మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐ భీమా నాయక్, ఎస్సై రాజేష్‌ను

# టిడిపి నేతల అభినందనలు

### యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 13**

మండలములోని గణేష్ నిమజ్జన వేడుకలు విజయవంతంగా నిర్వహించినందుకు సీఐ భీమా నాయక్, ఎస్సై వెంకట రాజేష్ అభినందనలు తెలియజేసిన కనిగిరి ఏం సి చైర్మన్ యారవ శ్రీనివాసులు , లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు. ఈ సందర్భంగా కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవశ్రీనివాసులు మాట్లాడుతూ గణేష్ నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిమజ్జనం జరిపినందుకు పోలీస్ ముందస్తు చర్యలు తీసుకున్నారని సీఐ భీమా నాయక్ , ఎస్సై వెంకట రాజేష్ కు అభినందనలు తెలియజేశామని యారవ శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్జాన్, ఇర్రి కోటిరెడ్డి, పిడుగు శీను మితికల నారాయణ, రసూల్ (కావేరి) పోక వినోద్, గుత్తి మహేష్, మండల రమణయ్య, శేషం మోసే, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వరద బాధితులకు అపన్న హస్తం






**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 13**

విజయవాడ ప్రాంతంలో వరద ముంపు గ్రామాల్లో ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు సంధ్య ఆక్వా అధినేత,మేనేజింగ్ డైరెక్టర్ కూనం వీరభద్రరావు, కృష్ణకుమారి దంపతులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధికి కోటి రూపాయల చెక్కును విరాళంగా ఇచ్చారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం కలిగిన కూనం వారంటే,సాయం చేయడంలో వారి తర్వాతే అనే విధంగా ప్రజల మనసుల్లో నిలిచిపోయారు.విజయవాడ ప్రాంతంతో పాటు ఆంధ్ర రాష్ట్రంలో వరదలకు ఇబ్బంది పడుతున్న ప్రజల కష్టాలు చూసిన వీరభద్రరావు, కృష్ణకుమారి దంపతులు చలించిపోయి,కన్నీరు మున్నీరయ్యారు.ఆపదలో, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుని తమ వంతు సాయం అందించడంలో ఎంతో తృప్తి ఉందని,అనేక రకాల ఇబ్బందులతో బాధపడుతున్న ప్రజలకు అపన్న హస్తం అందించడంలో మేము సైతం ముందు ముందుంటామని కూనం.వీరభద్రరావు కృష్ణకుమారి దంపతులు అన్నారు.

## చిలకలూరిపేట టాటా మోటార్స్ షోరూం లో నూతన కార్ల ప్రారంభోత్సవం...

### ముఖ్య అతిథిగా ఆర్టీఏ కేఎల్ రావు.వివిధ బ్యాంకు అధికారులు




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 13**

పట్టణంలోని ఎన్.అర్.టి. సెంటర్ లో ఉన్న టాటా మోటార్స్ వారి జాస్పర్ ఇండస్ట్రీస్ కార్ షోరూంలో కర్వ్ ఎస్‌యూవీసీ కూపే పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రికల్ కార్లను శుక్రవారం లాంఛనంగా మార్కెట్ లోకి విడుదల చేశారు.ప్రీమియం డిజైన్, బెస్ట్ ఇన్ క్లాస్ నెక్స్ట్ లెవెల్ ప్రీమియం ఫీచర్స్ తో వస్తున్న కర్వ్ ప్రారంభ ధర 9.99 లక్షలుగా, ఎలక్ట్రికల్ కారు 17.49 లక్షలుగా నిర్ణయించారు.ఈ టాటా కర్వ్ లో ప్రారంభ మోడల్ నుంచే ఆరు ఎయిర్ బ్యాగ్స్, అలాగే ఫైవ్ స్టార్ రేటింగ్‌ను కలిగిఉంది.మరింత సమాచారం కొరకు చిలకలూరిపేట బ్రాంచ్ మేనేజర్ నాగార్జున ను 9502444884 ద్వారా సంప్రదించాలని వారు కోరారు.అట్టహాసంగా జరిగిన ఈ కార్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చిలకలూరిపేట ఆర్టీఏ కేఎల్ రావు, ఎస్‌బిఐ మేనేజర్ సురేష్ కుమార్, ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ జిఎస్‌వి నాగేశ్వరరావు, మురికిపూడి కిషోర్ బాబు, కెనరా బ్యాంక్ మేనేజర్ మహేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, జాస్పర్ ఇండస్ట్రీస్ గుంటూరు జనరల్ మేనేజర్ సత్యనారాయణ, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దగదర్తి - బుచ్చి రోడ్డుకు మోక్షం కలగనుందని ఎమ్మెల్యే

**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 13**

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అధ్వానంగా తయారైన దగదర్తి - బుచ్చి రోడ్డుకు మోక్షం కలగనుందని కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు దగదర్తి లోని డిఆర్ ఛానెల్ వద్ద రోడ్డు పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పనుల ప్రారంభ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని దిగ్విజయం చేయవలసినదిగా ఆయన కోరారు. ఎన్నికల్లో గెలిచి రేపటికి 100 రోజులు అవుతుందని, ప్రజల అభిమానం, ఆశీర్వాదంతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో మరెన్నో కార్యక్రమాలు చేపట్టి కావలిని కనక పట్టణం చేస్తామని తెలిపారు.



## పౌష్టికాహారవిలువలు పై గర్భిణీలకు తల్లులకు అవగాహన



**దొనకొండ సెప్టెంబర్ 13 పెన్ పవర్**

స్థానిక మండలంలోని పెద్దన్నపాలెం పంచాయతీ పరిధిలోని చిన్న గుడిపాడు గ్రామంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవములు భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. సుభాషిని ఆధ్వర్యంలో గర్భిణీలకు బాలింతలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు పౌష్టికాహారం అందించవలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం వలన తల్లి, పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, పప్పు ధాన్యాలు, పెసలు, అలసందలు, బొబ్బర్లు, సెనగలు మొదలగునివి వివిధ వంటకాలు తయారు చేసుకుని తినడం వలన ఆరోగ్యకరముగా ఉంటారని తెలియజేశారు. ఆకుకూరలు, కూర కాయలు, గుడ్లు, పాలు, ప్రతి దినం ఆహారములు తీసుకోవాలని కోరారు. మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ గ్రేస్ మాట్లాడుతూ అన్ని పోషక విలువలు ఉన్న ఆహారం పిల్లలకు ఇవ్వడం వలన పిల్లల పెరుగుదల బాగుంటుందని తెలిపారు. తదుపరి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త పద్మ ఆయా మహాలక్ష్మి గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

### సి.డి.పి.ఓ - కె సౌజన్య



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 13**

కావలి రూరల్ మండల పరిధిలోని గౌరవరం గ్రామంలోని ఎస్టీ కాలనీ అంగన్వాడి సెంటర్ నందు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ్ మాసోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.డి.పి.ఓ - కె సౌజన్య పాల్గొన్నారు . ఈ సందర్భంగా సి.డి.పి.ఓ - కె సౌజన్య మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు పౌష్టికాహారం అందించవలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం వలన తల్లి, పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, పప్పు ధాన్యాలు, పెసలు, అలసందలు, బొబ్బర్లు, సెనగలు మొదలగునివి వివిధ వంటకాలు తయారు చేసుకుని తినడం వలన ఆరోగ్య కరముగా ఉంటారని తెలియజేశారు. ఆకుకూరలు, కూర కాయలు, గుడ్లు, పాలు, ప్రతి రోజా ఆహారముతో పాటు తీసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి మాట్లాడుతూ అన్ని పోషక విలువలు ఉన్న ఆహారం పిల్లలకు ఇవ్వడం వలన పిల్లల పెరుగుదల బాగుంటుందని అన్నారు. వ్యాధి నిరోధక టీకాల గురించి వివరించారు. గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల పై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ కె మాధవి , అంగన్వాడి టీచర్లు వి రమణమ్మ, ఏ తులసి, మల్లేశ్వరి,వి శేషామ్మ, ఆశ వర్కర్లు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## గురుబ్రహ్మ అవార్డుకు మురళీమోహన్ ఎంపిక

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 13:**



భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న గుర్రం మురళీమోహన్ కు కాకినాడకు చెందిన చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గురుబ్రహ్మ అవార్డుకు ఎంపికయ్యారు.శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంతో మంది ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో చేసిన తాను చేసిన సేవలు కు ఏ పి ఎస్ ఎస్ టి ఎఫ్ ఫోరం తరపున వరదల సందర్భంగా, లంక గ్రామాల్లో విద్యార్థిని విద్యార్థులకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లుగా ఆయన తెలియజేశారు. ఈ అవార్డును కాకినాడలోని సూర్య కళామందిర్ కల్పనా సెంటర్లో శనివారం తీసుకోవడం జరుగుతుందని మురళీమోహన్ ఈ సందర్భంగా తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# చట్రాపల్లి బాధితులను పరామర్శించిన ఎంపీ,జడ్పీ చైర్పర్సన్

**బాధితులకు సహాయం చేసిన జడ్పీటీసీలు**

**క్షతగాత్రులకు తక్షణ సాయం చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే డిమాండ్**

**అత్యవసరంగా కంటైనర్ గృహాల ఏర్పాటుకు హామీ**











**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 13**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామస్తులను అరుకు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనుజారాణి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సపర్ల గ్రామం వెళ్లి నిర్వాసితులను పరామర్శించారు.తమకు నష్టం జరిగింది, ఆపదలో ఉన్నాం, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు వస్తున్నారు హామీలు ఇస్తున్నారు తప్పా తాత్కాలికంగా అయినా తమకు నీడ అందించడం లేదని ఇంకా ఎన్ని రోజులు ఇలా పునరావాసంలో ఉండాలని గూడెంకొత్తవీధి మండలం చట్రాపల్లి వరద బాధితులు వారికి విజ్ఞప్తి చేశారు. అరకు ఎంపి తనూజారాణి, ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్పర్సన్ సుభద్ర, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శుక్రవారం గూడెంకొత్తవీధి మండలంలో పర్యటించారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయం కారిపోతోందని కొత్త భవనం మంజూరు చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కోరారు. అనంతరం సప్పర్లను సందర్శించారు. చట్రాపల్లి బాధితులను పరామర్శించి వారికి నగదుతోపాటు దుస్తులు, నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. బాధిత గిరిజనులతో మాట్లాడుతుండగా తాము ఇంకా ఎన్ని రోజులు ఈ పునరావాస కేంద్రంలో ఉండాలని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఎంపీ తనూజారాణి ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సమయం తీసుకుంటుంది కాబట్టి అత్యవసరంగా కంటైనర్ గృహాలను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వీలైనంత త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. శాశ్వత ప్రాతిపదికన ఆదర్శ కోలనీ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని వైకాపా అధినేత జగన్మోహన్రెడ్డి దృష్టికి తీసుకువెళతామని పేర్కొన్నారు. మీకు న్యాయం జరిగేవరకు కూటమి ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ సుభ్రద్ర మాట్లాడుతూ చట్రాపల్లి బాధితులను పునరావాసంలో వదిలేయడం సరికాదన్నారు. ఫార్మ కంపెనీలో చనిపోతే రూ. కోటి రుపాయలు పరిహారం అందించిన కూటమి ప్రభుత్వం గిరిజనులు ప్రమాదంలో చనిపోతే కేవలం రూ. 5లక్షలు ప్రకటించడం సరికాదన్నారు. గిరిజనులను చులకనగా చూడవద్దని పేర్కొన్నారు. బాధిత గిరిజనులను పునరావాసం నుంచి బయటకు వచ్చేలా వెంటనే ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చట్రాపల్లి బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులు ధైర్యంగా ఉండాలని వైసిపి పార్టీ నిర్వాసితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి, చింతపల్లి ఎంపీపీలు కుమారి, అనుషాదేవి, చింతపల్లి జడ్పీటీసీ బాలయ్య, జీకేవీధి సర్పంచి సుభద్ర, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వైకాపా యువజన విభాగం నాయకుడు శెట్టి వినయ్, వైకాపా చింతపల్లి మండల అధ్యక్షుడు మోరి రవి పాల్గొన్నారు.చట్రాపల్లి బాధితులకు ఆర్థిక, మరియు వస్తురూపంగా సహాయం చేసిన వారిలో పలువురు జడ్పీటీసీలు ఉన్నారు.

## శారదనికేతన్ పాఠశాలలో సీతారం ఏచూరి చిత్రపటానికి ఘన నివాళి

**బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి సీతారం ఏచూరి.**

**ఆయన మరణం దేశానికి తీరని లోటు.**

**-శారదనికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మత్స్యరాజు.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 13.**

విద్యార్థి దశ నుండే పేద ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన, విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడిన కమ్యూనిస్టు పార్టీ ఉద్యమనేత, శ్రమజీవుల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీతారాం ఏచూరికు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల శారద నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. కామ్రేడ్ సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలితో ఘన నివాళులర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మత్స్యరాజు మాట్లాడుతూ.. కార్మిక, కర్షక, ఉపాధ్యాయ, విద్యార్థి, మహిళ, రైతు గొంతుక మాజీ ఎంపీ సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారం ఏచూరి అని అన్నారు. ఆయన మరణం దేశానికే తీరని లోటని అన్నారు. దేశంలో కమ్యూనిస్టుగా, గొప్ప నాయకుడుగా ఎదిగి ఎందరికో మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. సీతారాం ఏచూరిని కోల్పోవడం అంటే గొప్ప మేధావిని దేశం కోల్పోయినట్లే అన్నారు. ఆయన చేసిన సేవలకు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చిందన్నారు. ఆయన ఈ దేశానికి అందించిన సేవలు, కార్మికలోకానికి చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఈ సందర్భంలో సీతారం ఏచూరి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు దొన్ను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం కాలేజీ హాస్టల్ కూరగాయలు టెండర్ ప్రక్రియ ఇక ఎన్ని నెలలు

**చింతపల్లి మాజీ ఎంపీపీ బాబురావు ఆరోపణ**






**చింతపల్లి,.,పెన్ పవర్ సెప్టెంబర్ 13**

పాడేరు ఐటీడీఏ పరిధిలో ఉన్న గురుకులం, ఏకలవ్య స్కూల్,హాస్టల్ లు కూరగాయలు గుడ్లు టెండర్ ప్రక్రియ ఈరోజు వరకు పూర్తి కాలేదు ఇప్పటికీ హాస్టల్ లు తెరచి 3 నెలలు దాటినటెండర్ ప్రక్రియ ఇంత వరకు పూర్తికాలేదని పౌరహక్కులసంఘంజిల్లా అధ్యక్షులు చింతపల్లిమాజీ ఎంపీపీవంతలబాబురావు తీవ్రంగా స్పందించారు ఆయనశుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ జూలై 10న కూరగాయలు గుడ్లు టెండర్ ప్రక్రియ పూర్తిచేస్తామని ఆగస్టు చివరివారంలోఏర్పాటు చేసినప్పటికీఅస్తవస్తంగా చేసి వదిలిపెట్టారని విద్యార్థులకు మెనూ ఏ విధంగా సక్రమంగా పెడతారని అసలే పర్యవేక్షణ లోపంతో ఉన్న గురుకులాల విషయంలో టెండర్ పూర్తి కాలేదని అధికారులపై ఆయన మండిపడ్డారు పేపర్ ప్రకటన ఇచ్చిన విధంగా సీడ్ కవర్ టెండర్ ప్రక్రియ జరగలేదని ఎవరైతే తక్కువ కూడా నమోదు చేస్తారు వారికి ఇవ్వాల్సిన గా కూరగాయలు గిరిజనులు తక్కువ కూడా ఇచ్చినప్పటికీ సంబంధిత అధికారి వారికి ఇవ్వకుండా పూర్తిగా అన్ని గిరిజన ఇతరులకే ఇచ్చే విధంగా ప్రిన్సిపాల్ చెప్పి వెళ్లిపోయిన విషయం టెండర్ వేసిన గిరిజనులు మాకు చెప్పారని గిరిజనులపై పూర్తిగా వివక్షత చూపుతున్న అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికి కూరగాయలు టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదని చింతపల్లి ఏకలవ్య స్కూల్ విషయానికొస్తే ఆ కవర్లు అయితే ఇప్పుడే లేదని అంతా అస్తవ్యస్తంగా ఉందని ఆయన అన్నారు టెండర్ గత నెల చివరి వారంలో పెట్టి ఇప్పటికీ దిశనిర్దేశం చేయలేదని టెండర్ ప్రక్రియలో డిపాజిట్లు కట్టిన వేల రూపాయలు చెక్కులు అలాగే ఉండిపోవడంతో అప్పు చేసి కట్టామని గిరిజనులైన మాకు టెండర్ రాకుండా చేసిన అధికారు లు కనీసం చెక్కులు తిరిగి ఇవ్వకుండా కాలక్షేపన చేస్తున్నారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాల్సిందని మా గిరిజన విద్యార్థుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారి కోరుతున్నానని లేకుంటే విద్యార్థుల తల్లిదండ్రులతో వివిధ సంఘాలతో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జ్ -జస్టిస్ పీవీ జ్యోతిర్మయ దంపతులు





**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 13**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జ్ జస్టిస్ పి వి జ్యోతిర్మయి దంపతులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి ప్రధాన ఆచార్యులు శ్రీనివాస్ ఆచార్యులు, ఏఈఓ ఎన్ ఆనంద్ కుమార్, ఆలయ పర్యవేక్షణ అధికారి రమణ, పిఆర్ఓ నాయుడు, అర్చక స్వాములు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా కప్ప స్తంభం ఆలింగనం, బేడ మండపం ప్రదక్షిణ, అనంతరము స్వామివారి దర్శనము, తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి స్వామివారి చిత్రపటం ప్రసాదాలు బహుకరించారు.

## 66వ వార్డులో ఫ్రైడే అండ్ డ్రైడే కార్యక్రమం





**గాజువాక పెన్ పవర్, సెప్టెంబర్ 13**

మహావిశాఖ నగరపాలక సంస్థ 66వ వార్డు కైలాష్ నగర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు, వ్యాధుల బారిన పడకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు పై సచివాలయ వైద్య ఆరోగ్య సిబ్బంది సూచనలు,సలహాలు ఇచ్చారు.ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్త వహించాలని, మలేరియా అండ్ డెంగ్యూ వ్యాధుల బారిన స్వయంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తీసుకోవాల్సిన రక్షణ చర్యలకు ఇంటిలో పనిముట్లు కి డెమో ఏర్పాటు చేశారు . ప్రతి ఒక్కరికి సెప్టిక్ ట్యాంకు, పైకప్పు కి నెట్ కట్టుకోవాలని, ఆ నెట్టు పంపిణీ చేయడం కూడా జరిగింది, ఈ కార్యక్రమంలో మలేరియాడిపార్ట్మెంట్ అధికారులు, శానిటేషన్ అధికారులు, జీవీఎంసీ అలాగే సచివాలయం సిబ్బంది వెల్ఫేరు, ఆర్ పి లు పాల్గొన్నారు ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పలు పార్టీ నాయకులు, కైలాష్ నగర్ సొసైటీ గ్రామ పెద్దలు, కాలనీ వాసులు పాల్గొన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటింటికి వెళ్లి ప్రజలకు సిబ్బంది ప్రత్యేక అవగాహన కల్పించారు.

## 87వ వార్డ్ లో పేరుకుపోయిన చెత్త తరలింపు





**గాజువాక : పెన్ పవర్, సెప్టెంబర్ 13**

పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో ఎప్పటినుంచో పేరుకుపోయిన చెత్తను రాష్ట్ర కార్యదర్శి వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ఆధ్వర్యంలో తరలించారు. సందర్భంగా అయన మాట్లాడుతూ , కణితి జిల్లా ప్రాథమిక పాఠశాల, దుగ్గాపువానిపాలెం పాఠశాల లో ఎప్పటినుంచో పేరుకుపోయిన చెత్తను జీవీఎంసీ జెసిబితో తరలించడం జరిగింది. అనంతరం జిల్లా ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు నిధులతో నిర్మాణాని చేపట్టిన భవనని సందర్శించడం జరిగింది. నిధులు మంజూరు కాక నిలిచిపోయిన భవనాన్ని త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం పూర్తయ్యేలాగా కృషి చేస్తానని ,ఉపాధ్యాయుల కోరు మేరకు ఆ భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేయుట కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు శిరసపల్లి బాబురావు, కణితి ఈశ్వరరావు, స్కూల్ యాజమాన్యం మన్నాజీ. పిటి సార్, ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ బోధకులు షర్మిల, డెలిఫినా, స్వరూప, నర్సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చట్రాపల్లి బాధితులకు అండగా ఉంటాం

**గిరిజన ఉద్యోగుల సంఘం**



**చింతపల్లి సెప్టెంబర్ 13 పెన్ పవర్**

చట్రాపల్లి బాధితులను ఆదుకునేందుకు గిరిజన ఉద్యోగుల సంఘం స్పందించింది. ఉపాధ్యాయులు, దాతల సహాయంతో బాధితులకు దుస్తులు వంట పాత్రలు, నిత్యవసర సరుకులు సమకూర్చుకుని శుక్రవారం చట్రాపల్లి గ్రామానికి వెళ్లి బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ముర్ల వెంకటరమణ, లోచలి రామకృష్ణ లు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చి విరివిగా ఆర్థిక సహాయాన్ని అందించి బాధితులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. అల్పపీడన ప్రభావంతో అతలాకుతలమైన మన్య ప్రాంతం తేరుకునేందుకు చాలా సమయం పడుతుందని ఈలోగా బాధితులకు భరోసాగా ఈ ప్రాంతానికి చెందిన వారీగా తమ వంతు సహాయంగా వీటిని అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## పెద్ద మనసు చాటుకున్న చిన్నారులు



**ఆనందపురం, పెన్ పవర్ సెప్టెంబర్ 13:**

ఇటీవల విజయవాడలో వరదలు రావడంతో విజయవాడ వాసులు కష్టాలను ఎదుర్కొంటూ జీవనం కూడా ఎంతో ఇబ్బందిగా ఉన్న ఈ పరిస్థితుల్లో వందలాదిమంది వ్యాపారస్తులు, ప్రజలు తమ వంతుగా సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆనందపురం మండలం నీలకుండీలలో గల శ్రీ సాయి స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు సేవా గుణాన్ని చాటుకుంటూ తాము దాచుకున్న డబ్బులను వరద బాధితులకు అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వారిని అభినందిస్తూ, చిన్నతనంలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన పెద్దయ్యాక విద్యార్థులలో సేవా దృక్పథం ఏర్పడుతుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లెంక సురేష్ మాట్లాడుతూ.... సేకరించిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయనున్నట్లు తెలిపారు.

## పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు దృష్టికి.. గోపాలపట్నం ఆటో డ్రైవర్ల సమస్యలు



**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 13**

ప్రతిరోజూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న గోపాలపట్నం ప్రాంతం ఆటో డ్రైవర్ల సమస్యలను విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈరోజు టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబును కలిసి తమ గోడును వినిపించుకున్నారు. తమపై ట్రాఫిక్ పోలీసులు కాకి చొక్క వేసుకొని, ఆటో ఆడిపిన ఆటో తాలూకు కాగితాలన్ని సక్రమంగా ఉన్నా కేసులు నమోదు చేసి, అధిక మొత్తంలో చలానాలు వేస్తున్నారని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గణబాబు వారి సమస్యలను తెలుసుకుని సానుకూలంగా స్పందించి, పరిస్కర మార్గం చూస్తానన్నారు.

## హోం గార్డుల ఒక్క రోజు వేతనం

**పదవీ విరమణ పొందిన హోంగార్డు కు రూ. 6,89,410**


**నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి**



**విశాఖ సిటీ,పెన్ పవర్,అక్టోబర్ 13 :**

పదవీ విరమణ పొందిన హోంగార్డు కు రూ. 6,89,410/-(హోం గార్డుల ఒక్క రోజు వేతనం) చెక్కును అందజేసిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.విశాఖపట్నం సిటీ హోంగార్డ్స్ యూనిట్ నందు హోం గార్డుగా విధులు నిర్వహించిన హెచ్.జి-267 రాచకొండ సుబ్బారావు కి (15.05.2024) పదవి విరమణ పొందారు. హోమ్ గార్డుల సంక్షేమం నిమిత్తం హోమ్ గార్డులు తమ ఒక్క రోజు వేతనం రూ. 6,89,410/- (అక్షరముల ఆరు లక్షల ఎనబై తొమ్మిది వేల నాలుగు వందల పది రూపాయ లు)ను సదరు పదవీ విరమణ పొందిన రాచకొండ సుబ్బారావుకి సి.పి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో. ప్రేమ జిత్, కమాండెంట్, హోంగార్డ్స్, విశాఖపట్నం రీజియన్, శ్రీ. కోటేశ్వర బాబు, రిజర్వు ఇన్స్పెక్టర్, హోంగార్డ్స్, విశాఖపట్నం సిటీ వారు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కి సత్కారం



**గాజువాక పెన్ పవర్, సెప్టెంబర్ 13**

స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కేశవరావు ని మర్యాదపూర్వకంగా స్టీల్ టి ఎన్ టి యు సి , జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐకు పుష్పగుచ్ఛం ఇచ్చారు. దుస్సాలువతో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ టిఎన్ టి యు సి అధ్యక్షుడు గుమ్మడి నరేంద్రకుమార్ ప్రధానకార్యదర్శి నమ్మి సింహాద్రి యూనియన్ సీనియర్ నాయకులు మండవ రఘుప్రసాద్ ,అరుగుల మణికుమార్, జనసేన యూనియన్ నాయకులు అట్టా అప్పారావు యూత్ సభ్యుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు రుణాలు రీషెడ్యూల్ చేయాలి

### బ్యాంకర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్







**విశాఖ సిటీ, పెన్ పవర్,సెప్టెంబర్ 13 :**

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు రుణాల ను రీషెడ్యూల్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివిధ బ్యాంకుల అధికారు లను ఆదేశించారు. తక్కువ వడ్డీకే రుణాలును మంజూరుచేయాలని కోరారు. సెప్టెంబర్ 8,9వ తేదీలలో జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు రుణాల రీషెడ్యూల్, కొత్త రుణాల మంజూరుపై ప్రత్యేక జిల్లా సలహాదారు కమిటీ సమావేశం(స్పెషల్ డిసిసి)జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శు క్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వలన పద్మనాభం, పెందుర్తి మండలాల్లో గల 31మంది రైతులకు చెందిన 7.84 హెక్టర్ల వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు జిల్లా వ్యవసాయాధికారి చెప్పారని అన్నారు. ఆ రైతులందరికీ వ్యవసాయ రుణాలు ఉన్నదీ, లేనిదీ పరిశీలించి రుణాలను రీ షెడ్యూల్ చేయాలని, లేని వారికి కొత్త రుణాలను మంజూరు చేయాలని పేర్కొన్నారు. కాకాని నగర్,కె.నగరంపాలెం ప్రాంతాల్లో మరణించిన పశువుల స్థానంలో కొత్త పశువులు కొనుగోలు చేసుకునేలా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నష్ట పోయిన మత్స్యకారులకు కూడ రుణాలను మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కలెక్టర్ తెలిపారు.తక్కువ వడ్డీకే రుణాలను మంజూరు చేయాలని బ్యాంకు అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, ఆర్బీఐ సూచనల మేరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జరిగిన నష్టాలను అంచనా వేసి ఆర్థికంగా ఆదుకునేం దుకు సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఆయన కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, డిఆర్డిఏ పీడీ ఎంఎస్. శోభారాణి, జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి, మత్స్య శాఖ జెడీ జి.విజయ, పశుసంవర్ధక శాఖ జెడీ డా. డి. రామకృష్ణ, వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి సన్నిధిలో.. అత్యంత వైభవంగా..మొదలైన పవిత్రోత్సవాలు









**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 13**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ స్వామివారి సన్నిధిలో అత్యంత వైభవంగా మొదలైన పవిత్రోత్సవాలు ఆలయ కార్యనిర్వహణాధికారి సింగాల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో స్థానాచార్యులు డాక్టర్ టీపి రాజగోపాల్, ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, వైదిక సిబ్బంది వేద పండితులు నాదస్వర వేద మంత్రాలు నడుమ శుక్రవారం రాత్రి 7 గంటలకు పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో పవిత్రోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయంలో సెప్టెంబర్ 13 నుంచి 16 వ తేదీ వరకు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. సెప్టెంబర్ 13న అంకురార్పణంతో ఈ ఉత్సవాలు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసమూర్తి దంపతులు, మాజీ ధర్మకర్త మండల సభ్యులు గంటల శీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెదగదిలి యూత్ ఆధ్వర్యంలో అన్నసమారాదన



**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 13**

జీవీఎంసీ 12 వ వార్డు పెదగదిలి కొండ ప్రాంతంలో గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు,అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు బుడుమూరి గోవింద్ పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుడు మూరి చిన రమణ, సబ్బవరపు సతీష్,సియ్యాద్రి శ్రీను,కిషోర్. అరుణ, దేవి, గౌరీ, మాలక్ష్మి, నాగమణి, జాన్, వెంకటేష్,ఆకాష్,పోలి,ఈసు, టింకు,అభి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్గిదొర మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి సత్యనారాయణ.**

**చింతపల్లి సెప్టెంబర్ 13 పెన్ పవర్ :-**

భారత కమ్యూనిస్టు పార్టీ చింతపల్లి మండల సమితి సభ్యుడు సీందేరి అగ్గి దొర మరణం మన్య ప్రాంతంలో పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. జీకే వీధి మండలం చట్రాపల్లి బాధిత గిరిజనులను పరామర్శించేందుకు ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో కలిసి వచ్చిన ఆయన మండలంలోని లంబసింగి పంచాయతీ భీమనాపల్లి గ్రామంలో మరణించిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు సిందేరి అగ్గిదొర పార్థివదేహాన్ని వారు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.





# స్వచ్ఛత హీ-2024 కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

### సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02 వరకు ప్రత్యేక ప్రణాళికతో కార్యక్రమాలు

### అక్టోబర్ 02న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ దివాస్ పేరుతో వేడుకలు

### స్టీరింగ్ కమిటీ సమావేశంలో దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖ సిటీ, పెన్ పవర్,సెప్టెంబర్ 13 :**

స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన స్వచ్ఛత హీ - 2024 కార్యక్రమాలను ప్రతిష్టా. త్మకంగా తీసుకొని విజయవంతంగా చేపట్టాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సంబంధిత షెడ్యూల్ కు అనుగుణంగా జిల్లాలో 13వ తేదీలోగా కార్యాచరణ రూపొందించి అందరూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. 17వ తేదీ నుంచి జిల్లా స్థాయి కార్యక్రమాలు మొదలవుతాయని, అధికారులందరూ సన్నద్ధంగా ఉండాలని, క్రతువును విజయవం తంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ విభాగాల అధికారులతో కూడిన జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ వివరాలను వెల్లడించారు. కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ షెడ్యూల్ ప్రకారం జిల్లాలో సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 02వ తేదీ నుంచి వివిధ కార్యక్రమాలు జరుగుతా యని తెలిపారు. స్వచ్ఛతా కి భాగిదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయి మిత్ర సురక్ష షివిరిస్ అనే మూడు ప్రధాన పిల్లర్ల ఆధారంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. భాగిదారీలో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలని, తల్లిపేరుతో ఒక మొక్కను నాటాలని, విద్యుత్ పొదుపు, నీటి ఆదా, ప్లాస్టిక్ నిరోధం, తాగు నీటి క్లోరినేషన్ ప్రక్రియ, ఆరోగ్యకరమైన జీవన విధానం తదితర అంశాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు చెప్పారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వాల్ పెయింట్స్ వేయాలన్నారు.సంపూర్ణ స్వచ్ఛతలో భాగంగా చెత్తచెదారం ఉండే ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టాలని, ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలని సూచించారు. రోడ్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, ఇతర పబ్లిక్ ప్రాంతాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి నిల్వలు ఉన్న చోట బ్లీచింగ్ చల్లడం, ఘన వ్యర్థాలను తరలించడం, పార్కులు, డ్రైనేజ్, విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాల క్లీనింగ్, పబ్లిక్ స్థలాల్లో సుందరీకరణ పనులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యకలాపాల్లో డ్రోన్లను వినియోగించాలని సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు, ఇతర పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా చిన్నారులకు చేతులు శుభ్రం చేసుకోవటంపై చెప్పాలని సూచించారు. మనం - వనం మాదిరిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. విద్యార్థులు, ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ ర్యాలీలు, అవగాహన శిబిరాలు నిర్వహించాలని చెప్పారు.మూడో పిల్లర్ అయిన సఫాయిమిత్ర సురక్ష షివిరిస్ లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలందించాలని సూచించారు. బాలల సురక్ష కార్యక్రమాలు, వాక్సినేషన్ డ్రైవ్, పోషకాహార పంపిణీ, వైద్య భీమా నమోదుకు సహకారం అందించాలని నిర్దేశించారు.మూడు రకాలుగా అన్ని మండల కేంద్రాల్లో, జీవీఎంసీ పరిధిలో, నియోజక వర్గాల పరిధిలో జరేగా కార్యక్రమాల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. అక్టోబర్ 02వ తేదీన స్వచ్ఛ భారత్ దివాస్ పేరుతో ముగింపు వేడుకలను నిర్వహించాలని, విజయవంతం అయ్యేలా అధికారులు చొరవ తీసుకొని పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా స్వచ్ఛత హీ - 2024కు సంబంధించిన గోడపత్రికను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమిషనర్ ఫక్కీరప్ప, ఎస్.డి.సి. సీతారామ మూర్తి, జీవీఎంసీ ఏడీసీ రమణమూర్తి, జడ్పీ సీఈవో సత్యనారాయణ, డీపీవో శ్రీనివాసరావు, సీపీవో శ్రీనివాసరావు, డ్వామా పీడీ సందీప్, డీఆర్డీఏ పీడీ శోభారాణి, డీఈవో చంద్రకళ, సోషల్ వెల్ఫేర్ డీడీ రామారావు, డీఎం%ఇ%హెచ్వో జగదీశ్వరరావు, ఐ.సీ.డీ.ఎస్ పీడీ జయదేవి, పీసీబీ ఈఈ ముకుందరావు, టూరిటం అధికారి జ్ఞానవేణి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.